# ఆపరేషన్ కగార్‌పై జాతీయ స్థాయిలో
# చర్చ జరగాలి

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నవభూమి ప్రతినిధి):** ఛత్తీస్‌ఘఢ్ తెలంగాణ సరిహద్దుల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ చర్యలపై రేవంత్‌రెడ్డి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రేవంత్‌రెడ్డితో నిన్న(ఆదివారం) శాంతి చర్చల కమిటీ భేటి అయింది. ఈ భేటిలో రేవంత్‌రెడ్డి దృష్టికి పలు కీలక విషయాలను నేతలు తీసుకువచ్చారు. సామాజిక కోణంలోనే నక్సలిజాన్ని చూస్తామని రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయడానికి తమ కేబినెట్‌లోని మంత్రులతో చర్చించిన తర్వాతే ఓ నిర్ణయానికి వస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.



**సామాజిక అంశంగానే మావోయిస్టుల సమస్య**

మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల అంశంగా చూడమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సామాజిక అంశంగానే మావోయిస్టుల సమస్యను చూస్తామని చెప్పారు. కాగా ఇవాళ(సోమవారం) మాజీ మంత్రి జానారెడ్డి ఇంట్లో శాంతి చర్చలపై సమావేశం జరిగింది. శాంతి చర్చలపై సీఎం రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో ఫోన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గతంలో శాంతి చర్చల సమయంలో ఉమ్మడి ఏపీ పార్టీ ఇన్‌చార్జిగా దిగ్విజయ్ సింగ్ ఉన్నారు. ఈ సమావేశం అనంతరం శాంతి చర్చలపై మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గతంలో శాంతి చర్చలు జరిగినప్పటి విషయాలను అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఈ విషయంపై కేకే, జానారెడ్డి, దిగ్విజయ్ సింగ్‌లతో చర్చించినట్లు తెలిపారు. జాతీయ పార్టీలో జాతీయ విధానం ఉంటుందని స్పష్టం చేశారు. కగార్ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**తర్వాతే ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం**

కగార్‌పై తమ పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి మించిన యోధురాలు లేరని ప్రశంసించారు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరాగాంధీదేనని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని ఆరోపణలు చేశారు. తనకు ,రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందని ఉద్ఘాటించారు. తాను ఎవర్నీ నమ్మించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీంలు ఏ రాష్ట్రంలోనూ అమల్లో లేవని తెలిపారు. ఎన్నికలకు చివరి 6 నెలలు తన పాలనపై చర్చ జరుగుతుందని అన్నారు. నిన్నటి వరంగల్ సభలో మాజీ సీఎం కేసీఆర్ తన అక్కసు మొత్తం వెళ్లగక్కారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**కేసీఆర్‌పై ఫైర్...**

పిల్లగాళ్లు అని కేసీఆర్ అన్నారని... మరి వారినేందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ స్పీచ్‌లో పస లేదని విమర్శించారు. సంవత్సరన్నర నుంచి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తీసుకు వచ్చామని... ఇప్పుడు వాటన్నింటిని సమీక్షిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాను ఇంకా ఇరవై ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాను చట్టప్రకారమే నడుచుకుంటానని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తప్పు చేసిన నేతలను అరెస్ట్ చేయమని ప్రజల నుంచి తమకు డిమాండ్ వస్తోందని చెప్పారు. తాను కమిట్మెంట్ ఇస్తే చేసి తీరుతానని అన్నారు. గతంలో అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పానని... అలాగే ఆయనకు ఇప్పించానని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డామని.. స్పీడప్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాన్ని స్ట్రీమ్ లైన్ చేశామన్నారు. ఆప్షన్ లేకనే కొంతమంది అధికారులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఉన్నపళంగా తీసేస్తే పాత విషయాలన్నీ తెలిసేది ఎలా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# పట్టపగలే
# నాలుగు ఇళ్లలో చోరీ

**❑ నిద్రావస్థలో నార్సింగి పోలీసులు**

**మణికొండ, ఏప్రిల్ 28 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గత కొద్దిరోజులుగా నార్సింగి పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. తాజాగా సోమవారం నాడు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో హైదర్ షాకోట్ విలేజ్, శాంతినగర్ లో దొంగలు రెచ్చిపోయారు. ఒకేసారి నాలుగు ఇళ్లల్లో చోరీలు చేసి విలువైన ఆభరణాలు సామాగ్రిని ఎత్తుకెళ్లిపోయారు. దీంతో నార్సింగి పరిధిలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సోమవారం నాడు హైదర్‌షాకోట్, శాంతినగర్‌లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలు అపహరించుకెళ్లారు. ఆ కాలనీలో నివాసం ఉండే రాజేశ్ ఇటీవల తన కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లాడు. అతను ఇవాళ తిరిగొచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో కంగారుపడిన రాజేశ్ నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. తన ఇంట్లోని 9.5 తులాల నెక్లెస్, మంగళసూత్రాలు కాజేశారని ఫిర్యాదు చేశారు. కాగా, అప్పటికే దొంగలు చుట్టుపక్కల ఉన్న మరో మూడు ఇండ్లలోనూ చోరీ చేశారు. రాజేశ్ పక్కింట్లో ఉన్న కోమలి ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఇక అదే కాలనీలో ఉండే పట్నం రమేష్ ఇంట్లోని తులం బంగారు ఆభరణాలు చోరి చేయగా, పక్కింట్లో ఉన్న చంద్రారెడ్డి ఇంట్లోని రెండు తులాల బంగారు ఉంగరాలు, రెండు చెవి దిద్దులు, ఓ వెండి గొలుసు చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగి పరిధిలో ఇలా వరుస దొంగతనాలు జరగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగలు బీభత్సం సృష్టిస్తుంటే కనీసం పెట్రోలింగ్‌ను కూడా సక్రమంగా చేయడం లేదని ఆరోపిస్తున్నారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ, కోకాపేట, నార్సింగి తదితర ప్రాంతాలలో వరస దొంగతనాలు జరిగినట్లు ఇప్పటికే ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికీ నిఘా వ్యవస్థను పటిష్టం చేయకపోవడం వల్లే ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే మరిన్ని ఇళ్లను దోచుకునే అవకాశం లేకపోలేదని అంటున్నారు.




నవభూమి
తెలంగాణ
అనుబంధం
29 ఏప్రిల్,2025 మంగళవారం పేజిలు:4
www.epaper.navabhoomi.in


# పెరిగిన అభ్యర్థుల సంఖ్య

- **లెక్కింపులోనే తేడా వచ్చింది**
- **ఒకే సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికవడం తప్పు కాదు**
- **గ్రూప్-1పై అప్పీల్ పిటిషన్‌లో టీజీపీఎస్సీ**





**హైదరాబాద్-నవభూమి:** గ్రూప్-1 మెయిన్‌కు హాజరైన అభ్యర్థుల్లో తొలుత ప్రకటించిన సంఖ్యకు తుది జాబితాకు మధ్య 10 మంది పెరిగిన మాట వాస్తవమేనని టీజీపీఎస్సీ అంగీకరించింది. తొలుత ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య కంటే ఆ తరువాత శాస్త్రీయంగా సేకరించిన వివరాలను బేరీజు వేశాక ఆ సంఖ్య మరో పది పెరిగిందని హైకోర్టుకు తెలియజేసింది. గ్రూప్-1 నియామకాలను తాతాలికంగా నిలిపివేయాలని ఈ నెల 17న సింగిల్ జడ్జి జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ టీజీపీఎస్సీ ద్విసభ్య ధర్మాసనం ఎదుట అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. టీజీపీఎస్సీ అదనపు కార్యదర్శి సుమతి (నోడల్ ఆఫీసర్ -లీగల్ ) ఈ అప్పీల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు జరిగిన మెయిన్ పరీక్షలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మలాజిగిరి జిల్లాల (మూడు కమిషనరేట్లు) పరిధిలో జరిగాయని తెలియజేసింది. పరీక్షలు పూర్తవగానే సూపరింటెండెంట్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా హాజరైన అభ్యర్థుల సంఖ్యను 21,075 అని ప్రకటించామని పేర్కొంది. ఆ తరువాత అభ్యర్థులు ఉపయోగించిన, ఉపయోగించని జవాబు పత్రాలు ఓఎంఆర్, నామినల్ రోల్స్ మొత్తం విశ్లేషించిన మీదట వారి సంఖ్య 21,085కు పెరిగిందని వివరించింది. పది మంది అభ్యర్థుల సంఖ్య పెరగడం వెనుక లెకింపుల్లో తేడా జరిగిందని తెలిపింది. ఆ మేరకు మళ్లీ ప్రకటన విడుదల చేశామని పేర్కొంది. బీ పూజితారెడ్డి అనే అభ్యర్థిని రీకౌంటింగ్‌లో తేడా ఉందని 60 మారులు తగ్గాయని వినతిపత్రం సమర్పించారని, దీనిని పరిశీలిస్తే కౌంటింగ్‌కు ముందు ఆ తర్వాత కూడా ఆమె మారులు 422.4 వచ్చాయని, ఆమె వినతిపత్రంలో మారులను తారుమారు చేసి ఇచ్చారని అప్పీల్ పిటిషన్‌లో వివరించారు. పరీక్ష కేంద్రాలను గుర్తించడానికి, తనిఖీలు చేయడానికి టీజీపీఎస్సీకి తగిన సిబ్బంది లేకపోవడంతో ఆ బాధ్యతను జిల్లా కలెక్టర్లుకు ఇచ్చామని తెలిపారు. కోఠి మహిళా కాలేజీలో పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడంతో ఆ కేంద్రాన్ని మహిళా అభ్యర్థులకు మాత్రమే కేటాయించామని పేర్కొన్నారు. బేగంపేట కాలేజీలో కేవలం మహిళలే ఉన్నారని, కోఠి మహిళా కళాశాలలోని రెండు సెంటర్ల నుంచి ఎకువమంది అర్హత సాధించారన్న ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. 18వ సెంటర్‌లో 5.41 శాతం, 19వ సెంటర్‌లో 4.12 శాతం చొప్పున అభ్యర్థులు అర్హత సాధించడం అసాధారణ విషయమేమీ కాదని అన్నారు. ఒకే సెంటర్ నుంచి ఎకువ మంది ఎంపికవడంలో తప్పేమీలేదని తెలిపారు. ఎస్టీ క్యాటగిరీలో టాప్ ర్యాంకు 206 కాదని, ఎరుకుల సామాజికవర్గానికి చెందిన యువతికి 12వ ర్యాంక్ వచ్చిందని తెలియజేశారు. ప్రిలిమ్స్ రాష్ట్రవ్యాప్తంగా జరిగినందున హాల్ టికెట్లపై జిల్లా, పరీక్ష కోడ్ వేయాల్సివచ్చిందని వివరించారు. అయితే, మెయిన్ పరీక్ష కేవలం జీహెచ్ఎంసీ పరిధిలోనే నిర్వహించినందున కోడ్‌ల విషయంలో అయోమయం ఏర్పడకుండా ఉండేందుకే మళ్లీ వేరే హాల్‌టికెట్లు ఇవ్వాల్సివచ్చిందని వివరించారు. బొమ్ము పూజితరెడ్డి అనే అభ్యర్థి తనకు రీకౌంటింగ్ తర్వాత మారులు తగ్గాయని తప్పుడు వినతిపత్రం ఇచ్చారని, ఆమెపై సర్వీస్ కమిషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీవీఆర్ కాలేజీలో మొదట 984 మంది అభ్యర్థులకు ప్రతిపాదన చేశామని, మహిళా విశ్వవిద్యాలయంలోని పరీక్ష కేంద్రంలో గ్రౌండ్ ఫ్లోర్ ఎత్తు ఎకువగా ఉన్నందున దివ్యాంగులకు ఇబ్బంది అవుతుందని భావించి ఇకడి నుంచి 87 మందిని సీవీఆర్ కాలేజీకి కేటాయించామని టీజీపీఎస్సీ తన అప్పీల్‌లో వివరించింది.

# కేటీఆర్‌కు గాయం..



**హైదరాబాద్-నవభూమి:** జిమ్‌లో వర్కవుట్లు చేస్తుండగా.. ఆయన నడుముకు గాయం అయింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పరీక్షలు చేసిన డాక్టర్లు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఈ విషయాలను స్వయంగా కేటీఆర్ తన ట్విటర్ ఖాతా ద్వారా తెలియజేశారు.

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గాయపడ్డారు. జిమ్‌లో వర్కవుట్లు చేస్తుండగా.. ఆయన నడుముకు గాయం అయింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పరీక్షలు చేసిన డాక్టర్లు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఈ విషయాలను స్వయంగా కేటీఆర్ తన ట్విటర్ ఖాతా ద్వారా తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా.. నడుముకు గాయం అయింది. డాక్టర్లు కొన్ని రోజులు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మీ ముందుకు వస్తా' అని పేర్కొన్నారు.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: ఆర్.జీ- త్రీ, జి.యం



**రామగిరి, ఏప్రిల్ 28 నవభూమి న్యూస్:** వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్.జీ-3 %డ% ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు తమ పేర్లను క్రీడల సమన్వయకర్త కె.నరసింహరెడ్డి, సెల్ నెంబర్ 9440560259 వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు

# మహిళా కార్మికుల సంక్షేమానికి పోరాడేది ఐఎన్టియుసి మాత్రమే - వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి




**రామగిరి, ఏప్రిల్ 28 నవభూమి న్యూస్:** ఆర్జీ త్రి ఏరియాలోని ఓసిపి టు లో ఐన్టియుసి పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, మహిళా పిట్ సెక్రెటరీలు తిలక్ ప్రియా, రంజాబి ల ఆధ్వర్యంలో మహిళా కార్మికులతో సోమవారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి విచ్చేశారు. మహిళా కార్మికులతో మైన్ లో ఉన్న సమస్యలు, పని ప్రదేశంలో వారి భద్రతకు సంబంధించినటువంటి విషయాలు చర్చించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , యూనియన్ సెక్రటరీ జనరల్ , వెజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో మహిళా కార్మికుల సంక్షేమం పెద్దపీట వేసేది ఐఎన్టిసి మాత్రమేనని, మహిళా కార్మికులు పని చేసుకోవడానికి అన్ని రకాలుగా వసతులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని ఏదైనా సమస్య ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే యజమాన్యంతో మాట్లాడి పరిష్కరించి అన్ని రకాలుగా అండగా నిలబడతామని తెలిపారు. సమావేశంలో మహిళ కార్మికులు చెప్పిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన యజమాన్యంతో మాట్లాడి తొందరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ మహిళా పిట్ సెక్రెటరీ తిలక్ ప్రియా రంజాబి, చందన, అనూష, రజిత, జ్యోతి ఇతర మహిళా కార్మిక సోదరీమణులు పాల్గొనడం జరిగింది

# సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 28:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ సిపిఐకి పూర్వ వైభవం తీసుకువద్దామని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వార్డు శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతం సిపిఐ పార్టీకి పెట్టని కోటగా నిలుస్తూ ప్రజల పక్షాన పోరాడిందన్నారు.

# కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మరు

- పదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి చేయని వారిని ప్రజలు
- అధికారం పోయినందన్న భ్రమలోకెసిఆర్ మాటలు
- పదేళ్ల పాలనల ప్రజలు బేజారై గద్దె దించారు
- అధికారం కోసమే కెసిఆర్ ప్రయత్నాలు
- అధికారంపై బీఆర్ఎస్ ఆశలు పగటి కలలే
- బీజేపైం చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు క్రిష్ణమోహన్



**చేవెళ్ల, ప్రతినిధి ఏప్రిల్ 28 నవభూమి :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలను పట్టించుకొని కేసీఆర్ వరంగల్ సభలో నీతులు మాట్లాడితే ఇంకా ప్రజలు నమ్మే స్థితిలో లేరని చేవెళ్ల మండల బీజేపైం ఉపాధ్యక్షులు క్రిష్ణమోహన్ అన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలు విన్న తరువాత అధికారం పోయిన భ్రమలో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి పదేళ్లు ప్రజలను అన్ని రంగాల్లో మోసం చేసి ఇంకా కాకమ్మ కథలు చెబితే ప్రజలు నమ్మరు కేసీఆర్ అంటూ విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రధాన హామీలు ఎందుకు నెరవేర్చలేదో వాటి గురించి మాట్లాడలేదు అని ఎద్దేవా చేశారు. పదేళ్ల మీ పాలన పట్ల ప్రజలకు బేజారయి గద్దె దించారని గుర్తు చేశారు. మళ్ళీ అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ ఆశలు పగటి కలలు మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరుల కుటుంబాలను మరిచిపోయారని అన్నారు. వాళ్ళకు ఏం చేశారని ప్రశ్నించారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం అధికారం కోసమే ఆరాటపడిందని ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఆలోచించలేదని అందుకే ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతాళంలోకి నెట్టారని విమర్శించారు. బిఆర్ఎస్ అదినేత కేసిఆర్ ఇప్పటికైనా తన నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు

# ప్రపంచ కార్మికదినోత్సవాన్ని విజయవంతం చేయండి

- కార్మికులు ఐక్యగా హక్కుల కోసం పోరాడాలి
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ




**చేవెళ్ల, ప్రతినిధి ఏప్రిల్ 28 నవభూమి :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అనేక్స్ గ్లాస్ కంపెనీలో మండల ప్రధాన కార్యదర్శి దప్పు శివయ్య అధ్యక్షతన 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ మేడేగోడపత్రికను కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడు మొదలు పెట్టారని పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయాన్ని చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని 139వ మే డే ను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజును మేడేగా జరుపుకుంటామని ఇది కార్మికుల పండుగ అని నాలుగు కోడ్ లు అమల్లోకి రావడం వల్ల 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని, దీనివల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనేక్స్ గ్లాస్ కంపెనీ కార్మికులు పురుషోత్తం, శేఖర్, ఇంద్రారెడ్డి, నరసింహులు ఐలయ్య, లింగం గౌడ్, సురేష్, రమేష్, శ్రీకాంత్, అభి, పాల్గొన్నారు

# మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు
- సమ్మర్ క్యాంపునకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ
- ఉల్లాసవంతంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పన
- సమ్మర్ క్యాంప్ నిర్వహణపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**రామగిరి- పెద్దపల్లి, ఏప్రిల్ 28 నవభూమి న్యూస్:** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు.

ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని , సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక గురువు శ్రీ విశ్వస్ఫూర్తి 85వ జన్మదినం

## ■ స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 28, నవభూమి ప్రతినిధి:** మానవతో రక్షతి రక్షితాః అనే ఉదాత్త నినాదంతో ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ విశ్వస్ఫూర్తి సమాజంలో మానవత్వ విలువలను నింపేందుకు తమ జీవితాన్ని అంకితం చేశారు. వారి 85వ జన్మదిన వేడుకల సందర్భంగా, స్ఫూర్తి కుటుంబం – తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ జోన్‌లోని మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్ఆర్ఓ కార్యాలయం సమీపంలో ఒక భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మానవత్వం, సేవా భావం, సమాజ సంక్షేమం వైపు ఒక పెద్ద అడుగుగా నిలిచింది.

మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరూ మానవత్వంతో జీవించాలని, సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొనేలా మానవతా సమాజాన్ని నిర్మించాలని గురు విశ్వస్ఫూర్తి బోధిస్తారు. ఈ ధ్యేయంతో ఆయన భక్తులు రాష్ట్రవ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో భాగంగా మహబూబాబాద్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం దాదాపు 350 మంది నిరుపేదలు, అభాగ్యుల ఆకలిని తీర్చింది. ఈ కార్యక్రమంలో 20 మంది వాలంటీర్లు అంకితభావంతో పాల్గొన్నారు.

ఈ అన్నదాన కార్యక్రమాన్ని మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతి రావు, ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, రవి కుమార్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ కొంపెల్లి వెంకటేష్ మాట్లాడుతూ, మానవత్వాన్ని చాటే ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు స్ఫూర్తినిస్తాయని, శ్రీ విశ్వస్ఫూర్తి గురువు 85వ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వాలంటీర్‌కు హృదయపూర్వక అభినందనలు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురు విశ్వస్ఫూర్తి భక్తులు, నిరుపేదలకు ఆహారం అందించడం ద్వారా తాము అపూర్వమైన సంతృప్తి, ఆనందం పొందినట్లు తెలిపారు. ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని వారు భావోద్వేగంతో పంచుకున్నారు.

కార్యక్రమంలో జోన్ సభ్యులైన జి. శ్యామ్ సుందర్, ఎం. నవీన్, కె. ప్రవీణ్ కృష్ణ, డి. అనంతరావు, ఎం. రాంబాబు, నాగమణి, బి. వెంకన్న, డి. క్రాంతి, జె. సింధు, శ్రీను, హిమ బిందు, హృదయ్, కార్తికేయ, భాను తదితరులు పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం సమాజంలో మానవత్వం, సేవా భావాన్ని మరింతగా వ్యాప్తి చేసే దిశగా ఒక మైలురాయిగా నిలిచింది. గురు విశ్వస్ఫూర్తి బోధనలు, ఆయన భక్తుల సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు బీజం వేస్తున్నాయని పాల్గొన్నవారు తెలిపారు.









# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో బడుగు బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో బడుగు బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సోమవారం జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిరుపేద,నిజమైన అర్హులను గుర్తించి వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యతగ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని నిబంధనలకు విరుద్ధంగా అధికారులు కానీ, నాయకులకు కానీ అక్రమాలకు పాల్పడితే వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏదునూరి రమేష్, జిల్లా నాయకులు జనంపెల్లి వెంకటేష్, నందిపాటి రాజు,బిసి,ఎస్సి,ఎస్టీ జేఏసీ నాయకులు మాదాసు రాజు పాల్గొన్నారు



# ఆదివాసీలు, మావోయిస్టులపై సైనికుల దాడులు ఆపాలి

## ■ న్యూడెమోక్రసీ నాయకులు కొమరం సీతారాములు

**గుండాల ఏప్రిల్ 28 నవభూమి:** కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనీ, కర్రెగుట్ట ను చుట్టుముట్టిన సైనిక బలగాలు వెనక్కి రావాలి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గుండాల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలనిమేధావులు నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకు వస్తున్న బిజెపి నరేంద్ర మోడీ-అమిత్ షా ప్రభుత్వాలు స్పందించకపోవడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి ఆదివాసీల అననాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణన్న, జిల్లా నాయకులు అరెం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, పెండకట్ల పెంటన్న, ఈసం మంగయ్య, మానాల ఉపేందర్, బానోతు లాలు, భూక్యా వెంకన్న, పాయం ఎల్లన్న, గోగ్గల శ్రీను, మోకాళ్ళ సూర్యనారాయణ, దుగ్గి శేఖర్, వాగబోయిన బుచ్చయ్య, అరెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రి జూపల్లి చొరవతో నాగర్ల బండ తాండలో విద్యుత్ 18 పోల్స్ ఏర్పాటు





**వీపనగండ్ల ఏప్రిల్ 29 నవభూమి-** వీపనగండ్ల మండలం నాగర్ల బండ తాండ లో మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో విద్యుత్ 18 పోల్స్ విద్యుత్ అధికారులతో మాట్లాడి తక్షణమే గ్రామానికి మంజూరు చేయించారు. గ్రామ నాయకులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ,,,గత కొంతకాలంగా గ్రామంలో విద్యుత్ సరఫరా లేక గత కొంతకాలంగా ఇబ్బందుల దృశ్య, గ్రామ నాయకులతో కలిసి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంభాలను మా గ్రామానికి స్పందించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రజల ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా 18 పోల్స్ మంజూరు చేసినందుకుగాను మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్య, నాయక్ ,భాస్కర్ నాయక్ ,తుల్చానాయక్, లాలు నాయక్, నరసింహ నాయక్ ,చంద్రు నాయక్ హనుమంతు నాయక్, ప్రకాష్ నాయక్, కృష్ణ నాయక్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంగినేనిపల్లి గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల ఏప్రిల్ 29 నవభూమి -**వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది సీఎం సహాయ నిధి నుంచి సహకారం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు, మంత్రిజూపల్లి సహకారంతో మంజూరైన చెక్కులను వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందెం చెన్నారెడ్డి పందెం విజయభాస్కర్ రెడ్డి టైలర్ రాముడు వెంకట్ స్వామి గౌడ్ పంపిణీ చేసారు.గుండ్రాల రంగయ్య గౌడ్ 60.000 వేల రూపాయల చెక్కు మంజూరయ్యాయి వాటిని కుటుంబానికి అందించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బాలకృష్ణకు శుభాకాంక్షలు

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 28 నవభూమి :** సినీ నటుడు హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ ప్రకటించి సోమవారం ద్రౌపతి ముర్ము చేతుల మీదగా పురస్కారం అందుకున్న సందర్భంగా ఎర్రుపాలెం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోమల సామేలు మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి వాసిరెడ్డి శివకుమారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు

# సర్కారు భూమి కబ్జా...ఎమ్మార్వోకు ఎంత?

- నిషేధిత భూముల్లో అక్రమనిర్మాణాలు
- అసైన్డ్ రికార్డు కంటే ఎక్కువ ప్రభుత్వ భూమి కబ్జా
- నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ షెడ్ల నిర్మాణం
- నామమాత్రపు చర్యలతో మమ అనిపించారు
- సబ్ అర్బన్ విల్లాస్ 2 గేట్లలో 1 మాత్రమే క్లోజ్
- గేటు ముందు షెడ్లు అలాగే వదిలేశారు
- మట్టి రోడ్డు తొలగించి సీసీ రోడ్డు వదిలేశారు.
- చట్టం పెద్దలకు చుట్టం అని నిరూపించిన ఎమ్మార్వో

**చేవెళ్ల, ప్రతినిధి ఏప్రిల్ 28 నవభూమి :** రికార్డు కంటే ఎక్కువ భూమి కబ్జా చేసి, ఆ భూమిలో యదేచ్చగా అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి. కానీ, అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి చెందిన అధికారుల అండదండలు ఉండడంతోనే పనులు కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని.. కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ దాన్ని ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేస్తే రెవెన్యూ అధికారులు కనీసం నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవనే విమర్శలు లేకపోలేదు. అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోకపోగా.. అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు.

**నామమాత్రపు చర్యలతో మమ అనిపించారు**

శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 316 ప్రభుత్వ అసైన్డ్ కబ్జా చేసి సబర్బన్ విల్లాస్ నిబంధనలకు విరుద్దంగా రోడ్లు వేసి ఆక్రమించరన్నా వరుసకథనాలతో ఆర్డివో ఆదేశాలతో ఆలస్యంగా స్పందించిన శంకర్పల్లి రెవెన్యూ అధికారులు నామమాత్రపు చర్యలు చేపట్టారు. సబర్బన్ విల్లాస్ రెండు ప్రధాన దారులు (గేట్ )లు 316 లోనే ఉన్నాయి. మొదటి గేట్ వద్ద విల్లాస్ పట్టా ల్యాండ్ దాటి ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రధాన రోడ్డు (బీటీ)నిర్మించారు. ఇది నిజంగానే రెవెన్యూ అధికారులు సర్వే చేసినట్లయితే ఈ విషయం తెలిసుండేది. కానీ ఉన్నతాధికారుల ఒత్తిళ్లకు లోబడి ఎదో చర్యలు తీసుకున్నాం అని చూపించడానికే అన్నట్టుగా శంకర్పల్లి రెవెన్యూ అధికారుల తూతూమంత్రంగ చర్యలు చేపట్టి 2 వ గేట్ మూసివేసి, అంతకే వదిలేసి వెళ్లిపోయారు. 316 లో 2 పోరంబోకు భూమిని ఆక్రమించి చుట్టూ కాంపౌండా నిర్మించిన బిల్లా అకౌంట్ వెంచర్ పై చర్యలేవి?గుర్తైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఎందుకు ఉడిపించలేదు. ఫిర్యాదు చేసి నెల రోజులు గడిచిన తర్వాత కూడా కనీసం సర్వే చేయని నిస్సాహయ స్థితిలో శంకర్పల్లి రెవెన్యూ అధికారులు ఉన్నారంటే వారి విధి నిర్వహణ ఎలా ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికారులే భక్షకులు అవుతూ నామమాత్రపు
చర్యలు చేపట్టి మమఅనిపించారు.

**ఈ బీటీ రోడ్డు అక్రమం కాదా ఎమ్మార్వోగారు ?**

316 ప్రభుత్వ భూమిలో నుండి ప్రధాన దారి అయిన మొదటి గేటు బీటీ రోడ్డును మాత్రం ఇంచుకైనా ముట్టుకోలేదు. అంటే ఈ రోడ్డు అక్రమం కాదా? రెవెన్యూ అధికారులకు విల్లాస్ పై ఎందుకంత ప్రేమ అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అదే పేదవాడైతే 100 గజాల ప్రభుత్వ భూమిలో గూడు కట్టుకుంటే ఇదే రెవెన్యూ శాఖ అధికారులు ఆగ మేఘాల మీద ఉరుకులు పరుగులతో పేదవాడు కట్టుకున్న చిన్న నిర్మాణాన్ని నామరూపాలు లేకుండా తొలగిస్తారు. అదే కార్పొరేట్ కంపెనీలైతే ఒకవైపు చర్యలు మరోవైపు ఉపశ్చర్యలా? అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**రికార్డు కొంత కబ్జా కొండంత! ఇదీ, కనిపించలేదా?**

316 సర్కార్ భూమిలో అక్రమంగా చేపట్టిన షెడ్ల నిర్మాణం.శంకర్పల్లి పట్టణ రెవెన్యూ పరిధిలోని 316లో చిన్న శంకర్పల్లి గ్రామానికి చెందిన దుర్గం వెంకటయ్య అలియాస్ (డీలర్ వెంకటయ్య) అనే వ్యక్తికి ప్రభుత్వం సాగుచేసుకోడానికి 28 గుంటలు అసైన్డ్ భూమిని కేటాయించింది. అయితే డీలర్ వెంకటయ్య తనకు ఉన్న 28 గుంటల భూమి కంటే ఎక్కువ (ఎకరా) భూమి కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా ఈ షెడ్లు నిర్మాణం చేపట్టాడని ఆరోపణలు వినీపిస్తున్నాయి. వెంకటయ్య రాజకీయ పలుకుబడితో ఈ అక్రమ షెడ్ల నిర్మాణాం చేపట్టాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సబర్బన్ విల్లాస్ ముందున్న భూమి కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన షెడ్లు అధికారులకు కనిపించలేదా?.. లేక చూసి వదిలేశారా అన్న ప్రశ్న చర్చనీయంశం అయ్యింది. అందరికి చట్టం ఒకటే కాని రాజకీయ పలుకుబడి ఉన్న కొందరు అక్రమార్కులకు, భూకబ్జాదారులకు రెవెన్యూ చట్టం, చుట్టమని శంకర్పల్లి రెవెన్యూ అధికారులు నిరూపించించారు . ఒకరిపై చర్యలు మరొకరికి ఉపశ్చర్యలా అంటూ సర్కారు భూమి కబ్జాలో ఎమ్మార్వోకు ఎంత? అనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం అంతా తెలిసి ఏమి తెలియనట్టుగా వ్యవహారిస్తున్నారు.

**సర్వే నెం 316లో అన్ని అక్రమాలే!**

శంకర్పల్లి పట్టణకేంద్రంలో సర్వేనెంబర్ 316 లో పలు అక్రమాలపై “నవభూమి పత్రిక “పలుసార్లు వరుస కథనాలను వెలువరించింది. వరుసకథనాలతో ఆలస్యంగా చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులు నామమాత్రపు చేపట్టారు. 316 లో ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలపై శంకర్పల్లి రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదనే అంశం చర్చనీయంగా మారింది. భూ కబ్జాపై చర్యలు చేపట్టిన ఎమ్మార్వో షెడ్ల పక్కనున్న సబ్అర్బన్ విల్లాస్ 2వ గేట్
పక్కనే ఉన్న ( కబ్జా భూమిలో భారీ షెడ్లు )నెంబర్ 316 ప్రభుత్వ భూమిలో చిన్న శంకర్పల్లి గ్రామ ప్రధాన రహదారికి అనుకుని కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన ఈ షెడ్లను ఎందుకు తొలగించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై అధికారులను వివరణ కోరగా.. మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాలల్లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణాదారులపై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

**ప్రభుత్వ భూముల్లో కనిపించని సూచిక బోర్డులు**

ప్రభుత్వ భూములు అక్రమకు గురికాకుండా ప్రభుత్వ ఇది భూమి అని బోర్డులు ఏర్పాటు చెయ్యాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సూచిక బోర్డులు రెవెన్యూ కార్యాలయానికే పరిమితమాయ్యాయి. కాని వాటిని అవసరం ఉన్నచోట ఏర్పాటు చెయ్యటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి . ప్రభుత్వ భూములలో సూచిక బోర్డులు లేకపొవటంతోనే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని చెబుతున్నారు . ఒకవేళ ఎక్కడైనా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతే ఇది ప్రభుత్వ భూమి అని తెలుసుకునే పరిస్థితి లేదని ప్రజలు చెబుతున్నారు.









## ముకుందరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి ఏప్రిల్ 28(నవభూమి):** రాయపర్తి మండలం,రాగన్న గూడెం గ్రామానికి చెందిన మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి పెద్ద నాన్న సరికొండ యాకుబ్ రెడ్డి తండ్రి ముకుందరెడ్డి మరణించగ పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులర్పించినా..తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,రామ నాయక్, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు పుల్లు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాతృమూర్తి సేవలో యశోద గురువయ్య

**జన్నారం, నవభూమి:-** కన్న తల్లిదండ్రుల సేవ ఎంతో పుణ్యప్రదమైంది అని పురాణాలు చెబుతున్నాయి ఎంతో పుణ్యం చేసుకుంటే గాని కన్నతల్లికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తుంటారు జన్నారం మండలం కేంద్రానికి చెందిన యశోద గురువయ్య వారి మాతృమూర్తి 100 సంవత్సరాల పైబడి మంచానికి పరిమితమైన ఆమెను నిత్యం చంటి పిల్లల గోరుముద్దలు తినిపిస్తూ కన్నతల్లి సేవకే నిమిత్తమయ్యారు నేటి రోజుల్లో వయసు పైబడిన తల్లిదండ్రు బాగోగులను చూసుకోవడంలో ఎంతోమంది కొడుకులు నిర్లక్ష్యం వహిస్తూ అనాధ ఆశ్రమంలో చేర్పిస్తూ చేతులు దులిపేస్తున్న నేటి రోజుల్లో నిత్యం కన్నతల్లికి సపర్యాలు చేస్తూ ఆమె బాగోగులు చూసుకోవడమే మహాభాగ్యంగా భావిస్తున్నారు గురవయ్య

## పరామర్శ,ఆర్థిక సాయం అందజేత



**రామగిరి, ఏప్రిల్ 28 నవభూమి న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజు ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. అడ్రియాల గనిలో జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు పరామర్శించారు. ఆయనకు రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కొవ్వూరి.సురేష్, బీఆర్ ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ రావు,సందేవేన కుమార్, భోగే సతీష్,మండలి శంకర్, కెక్కేర్ల మోహన్,మెడగొండ తిరుపతి పాల్గొన్నారు

## వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభ సక్సెస్

**కొత్తగూడెం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వనమా వెంకటేశ్వరరావు 40 సంవత్సరాలు కాలంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా